# మోకీలతాండ వర్త్య స్వాతి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్ పల్లి మండలం మోకిలా తండా వాస్తవ్యులు వర్త్య భాస్కర్ నాయక్, నీల దంపతుల కుమార్తె వర్త్య స్వాతి జన్మదిన సందర్భంగా మోకిలా తండాలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం నోట్బుక్కులు, పెన్సిల్లు, పెన్నులు తదితర విద్యా సంబంధ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వర్త్య భాస్కర్ నాయక్ మాట్లాడుతూ తాను కూడా ఈ తాండాలోని పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించానని తెలిపారు. ఉడతా భక్తిగా ఎంతో కొంత సహాయం విద్యార్థులకు చేయాలని ఉద్దేశంతో తమ కూతురు జన్మదిన వేడుకలు తాండ పాఠశాలలో జరుపుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. కాగా ఇక తమ ఇంట్లో ఏ కార్యం జరిగిన ఈ పాఠశాలలోని జరుపుకుంటామని తెలిపారు. రాబోయే కాలంలో విద్యార్థులకు క్రీడా సంబంధమైన వస్తువులను అందజేస్తామని చెప్పారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు, ప్రత్యేక వంటకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండ పెద్దలు, వారి కుటుంబీకులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, తండా యువజనలు పాల్గొన్నారు.

# నీట మునిగిన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ ఆఫీస్ రోడ్డు

**స్టేషన్ కి వెళ్లలేని పరిస్థితి**





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మనోహరబాద్ మండలంలో గత రాత్రి నుండి ఏకాదటిగా కురుస్తున్న వర్షనికి మనోహరాబాద్ పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం పూర్తిగా జరదిగ్బంధంలోకి పోవడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఆర్పడింది వాహనలు పక్కన పెట్టి పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయాలకు వచ్చే ప్రజలు, పోలీస్ సిబ్బంది వెళ్లాలన్న నడుచుకుంటూ నడుము లోతు నీటిలోంచి వెళ్లి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వర్షం వచ్చిన ప్రతిసారి వరద కాలువలు రోడ్డుపై నుంచి వెళుతుందాడంతో పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయనికి వెళ్లాలంటేనే జంకుతున్న జనాలు, ప్రభుత్వ కార్యాలయ%శీ%కు సొంతభవనాలు ఏర్పాటు కాకపోవడం వల్లే ప్రతిసారి ఇలాంటి సమస్యలే తలేత్తుతున్నాయని ప్రభుత్వ అధికారులే చెబుతున్నారు.

# చెరువులు అనుకున్నారా కాదు కాలనీలే.





**- తూప్రాన్ లో దంచికోట్టిన వాన నీటమునిగిన కాలనీలు, పంట పొలాలు**
**- సహాయక చర్యలు చేపట్టని మున్సిపల్ అధికారులు**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మెదక్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు తూప్రాన్ పట్టణంలోని ఎబి కాలనీ, గాయత్రి నగర్ కాలనీలు నీట మునిగి పలు కాలనీలు ఇళ్లల్లోకి వర్షం నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టణ వాసులు, చెరువులు,వాగులు నిండి పొంగుతున్నాయి.రానున్న 24 గంటల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు, గాయత్రి నగర్ కాలనీ పూర్తిగా దాదిగ్బంధంలో చిక్కుకోవడంతో కాలనీలను పరిశీలించిన ఎస్ఐ శివానందం వరద నీరు పోయేలా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయించారు, బుధవారం నాడు తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ దగ్గర హాల్దీ వాగు ఉగ్రరూపం దాల్చింది హాల్దీ వాగు మీదగా వెళ్లాల్సిన కిష్టాపూర్, వెంకటయపల్లి, నర్సంపల్లి, తండలకు వెళ్లే రోడ్డు పొంగి పోర్లడంతో చుట్టూ తిరిగి పోవాలంటే మరో 5-10 కిలోమీటర్లు ఎక్కువవుతుందని గ్రామస్థులు వాపోయారు, రాబోయే 24 గంటల్లో మరింత వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.రాకపోకలు బంద్ అయిన తూప్రాన్, కిష్టాపూర్, వెంకటయ్య పల్లి, గుండ్రెడ్డిపల్లి, నర్సంపల్లి, గౌడిగూడెం, మల్కాపూర్, గ్రామాలకు రాకపోకలు బంద్ కావడంతో ప్రజలు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని అవసరం అత్యవసరం ఐతేనే ఇంటి నుండి బయటికి రావాలని వచ్చిన అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ధ్వంసం అయినా పంటలు, రోడ్లు,ఇల్లు పర్యవేక్షించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. పంటనష్టం ఇతర వివరాలను కూడా తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు తెలిపారు

# కాళ్లకల్ లో వర్షానికి కూలిన ఇండ్లు తప్పిన ప్రమాదం:మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్




**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షం కారణంగా రెండు పెంకుటిల్లు బయట గోడలు కూలిపోయాయి గ్రామంలో ఇబ్బంది కర పరిస్థితులు తలెత్తకుండా గ్రామ పంచాయతీ సెక్రటరీ జే.ప్రియాంక, కాళ్లాకల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలిన గోడతో పాటు ఇంకా శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి వెంటనే వాటిని తొలగించేందుకు పంచాయతీ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారి వెంట మైనారిటీ నాయకులు ఇర్ఫాన్, చుక్క నర్సింహ, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాలకు రాకపోకలు నిలిపివేత

**- జంగంపేట ప్రధాన రహదారి వాగు పొంగిపొర్లుతుండడంతో రాకపోకలు బంద్**



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జంగంపేట ప్రధాన రహదారి భారీ వర్షాలకు సమీపంలోని వాగులు పొంగిపొర్లుతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గత రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు పెద్ద ఎత్తున రాయిని చెరువు పొంగి పొర్లుతుండడంతో భారీగా వరద నీరు వాగుల గుండా పొంగిపొర్లుతూ రహదారులను దిబ్బందించాయి. దీంతో జిన్నారం జంగంపేట గ్రామాల మధ్య రాకపోకలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ప్రయాణికులు వాహనదారులు సమీప గ్రామాల ప్రజలు రవాణా వ్యవస్థ నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# గణపతి నిమర్జనోత్సవానికి ఆహ్వానం

**- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ని ప్రత్యేక అతిథిగా ఆహ్వానం**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాలలో హనుమాన్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నిమర్జనోత్సవం శుక్రవారం నాడు వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా హనుమాన్ సేన సభ్యులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. నిమర్జనో త్సవం సందర్భంగా శోభాయాత్ర, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలి పారు. భక్తులు, గ్రామస్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి గణపతి నిమర్జనోత్సవాన్ని చేయాలని కోరారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి బిఆర్ ఎస్ నాయకులు

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి సూచించారు**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి సూచించారు. గురువారం గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజిఆర్ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. రహదారులపై నీరు నిలిచిన చోట్ల వాహనాల రాకపోకలు తగ్గించాలని, విద్యుత్ తీగలు తెగిన ప్రాంతాలకు వెళ్లరాదని హెచ్చరించారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో అధికారులు ఇచ్చే సూచనలను పాటిస్తూ ప్రజలు కలసి ముందుకు సాగితేనే వరద ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని స్పష్టం చేశారు. వర్షాలు కొనసాగుతున్నంతవరకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, హనుమంత్ రెడ్డి,తుపాకులరాజు, విశాల్ గౌడ్,బాల్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, సాయి రెడ్డి, భార్గవ్ చారి, గోపాల్,యాదిరెడ్డి,లక్ష్మణ్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

# శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**మల్లికార్జున స్వామి కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సంధ్య దంపతులు, అనంతారం మాజీ సర్పంచ్ చిమ్ముల నరేందర్ రెడ్డి, దీపా దంపతులు ఆదివారం శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున స్వామి కృపతో పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# మోకిలలో ఘనంగా శంకర్ పల్లి ఏఎంసి మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**శంకర్ పల్లి మండలం మోకిలా గ్రామంలో శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సభావత్ రాజు నాయక్ జన్మదిన వేడుకలు బుధవారం ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. అభిమానులు ఆయనకు శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు. శంకర్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎం డి. జిలాని పాషా రాజు నాయక్ ను శాలువతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ తమ్ముడు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజా నాయక్, కుమారులు రాజేష్ నాయక్, రాహుల్ నాయక్, ఎండి. నయీమ్, కైలాష్, రాజు, రాములు మేఘరాజ్, వాజిద్, నరేష్ నాయక్, సీనియర్ రిపోర్టర్ సురేందర్ దేవకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

